RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబాద్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం

ప్రధాన సంపాదకులు : కురిమీళ్ల చంద్రశేఖర్ గౌడ్

ఆదివారం 17 - మే - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 58 | పేజీలు : 8 | వెల - 5 /

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY

CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD

Sunday 17- 05 - 2026 | VALLUM - 05 | ISSUE 0 58 | PAGES - 8 | RS 5 /

టాప్ న్యూస్

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

- ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన
- అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్



విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

- చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు



తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక

## నీట్ పేపర్ లీక్ కేసు

### పుణెకు చెందిన బాటనీ టీచర్ మనీషా అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి, పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారేను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె నీట్ బయాలజీ ప్రశ్నాపత్రం లీక్ కావడంలో కీలక పాత్ర

## 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

- నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా
- కాబోయే సిఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి



## నీట్ పేపర్ లీక్ వ్యవహారం



సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక ్కు సం బం ధించి కేంద్రంపై లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు.

- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ



### లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి

పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది.

# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ



- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి:



- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ
- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం
- హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ
- నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

### ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్ళుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్,



## 'జన నాయగన్' విషయంలో విజయ్ కీలక నిర్ణయం



- వచ్చే నెల విడుదల కాబోతున్న 'జన నాయగన్' సినిమా టైటిల్స్ లో ముఖ్యమంత్రి విజయ్ అని వేయాలని భావించిన చిత్ర బృందం
- దళపతి అనే ట్యాగ్ లైన్ నే కొనసాగించాలని చెప్పిన విజయ్

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు



సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 17 - 05 -2026

## నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం.“కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను“ అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు.“అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను“ అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## ‘జన నాయగన్‘ విషయంలో విజయ్ కీలక నిర్ణయం

తమిళనాడు రాజకీయాల్లో సంచలన విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్ నటించిన చివరి చిత్రం ‘జన నాయగన్‘ విడుదలకు సిద్ధమవుతోంది. ఎన్నికలకు ముందే తెరకెక్కిన ఈ చిత్రం, రకరకాల కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా వచ్చే నెల విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. విజయ్ ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్నందున, ‘జన నాయగన్‘ సినిమాలో ఆయన పేరుకు ముందు ఎప్పటి నుంచో వస్తున్న ‘దళపతి‘ అనే బిరుదుకు బదులుగా ‘ముఖ్యమంత్రి విజయ్‘ అని వేయాలని చిత్ర బృందం భావించింది. అయితే, ఈ ప్రతిపాదనను సీఎం విజయ్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. సినిమా రంగంలో తనను అంతటి వాడిని చేసిన ప్రేక్షకులకు, అభిమానులకు గౌరవమిస్తూ.. ఎప్పటిలాగే ‘దళపతి‘ అనే ట్యాగ్ లైన్‌నే కొనసాగించాలని ఆయన నిర్మాతలకు స్పష్టం చేసినట్లు సమాచారం. రాజకీయ హోదాను దృష్టిలో ఉంచుకుని సినిమాలో ఆయన ఇంట్రడక్షన్ సీన్లను లేదా కొన్ని డైలాగులను మార్చాలని మొదట అనుకున్నప్పటికీ, కథా గమనం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో ఆ మార్పులు కూడా వద్దని విజయ్ వారించినట్లు సమాచారం. దీంతో ఈ వార్త ప్రస్తుతం కోలీవుడ్, సోషల్ మీడియా సర్కిల్స్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. పొలిటికల్ ఇమేజ్ కోసం కాకుండా, సినిమాను సినిమాగా మాత్రమే చూడాలనే ఆయన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

### నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి
### మంత్రి సీతక్క సూచన

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అననింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

## భోజ్‌శాల వద్ద భద్రత కట్టుదిట్టం

భోజరాజు కాలంలో ఏర్పాటు చేసిన భోజశాల కాలక్రమంలో ఇస్లాం దాడుల్లో కనుమరుగయ్యింది. దానిని ముస్లింలు స్వాధానం చేసుకున్నారు. ఆనాటి నుంచి ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఇది సరస్వతీమాత ఆలయంగా హిందువుల విశ్వాసం. తాజాగా మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికి చెందుతుందని ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నాడు సంచలన తీర్పు వెలువరించింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆలయాన్ని సందర్శించే ప్రజలకు తగిన వసతులు కల్పించాలని సూచించింది. భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958 నాటి ఎఎస్ఐ చట్టం ప్రకారం, ఈ ఆస్తుల బాధ్యతలను ఎఎస్ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఎఎస్ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన రెండు వేల పేజీల సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణం కంటే ముందే అక్కడ పర్మార్ రాజుల కాలం నాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సవాలు చేస్తామని ముస్లిం గ్రూపు ప్రకటించింది. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఎఐఎఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధార్‌లోని భోజ్‌శాల ఆలయం- కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ పరిసరాల్లో దాదాపు 1,200 మంది పోలీసులను మోహరించారు. వివాదాస్పద ప్రదేశాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధార్ కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా హెచ్చరించారు.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

## నీట్ పేపర్ లీక్ కేసు

పుణెకు చెందిన మనీషా బోటనీ విభాగంలో సీనియర్ అధ్యాపకురాలు

మనీషాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పక్రియలో స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా నియమించింది. ఏప్రిల్ నుంచి ఆమె కొందరు నీట్ అభ్యర్థులకు తన ఇంటి వద్దే శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె వారికి నీట్ పరీక్షకు సంబంధించిన బోటనీ, జువాలజీ పేపర్లలోని ప్రశ్నలను లీక్ చేశారు. ఆ ప్రశ్నలను నోట్ బుక్‌లో రాసుకోవాలని, టెక్స్ట్ బుక్‌లో మార్క్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆమె లీక్ చేసిన ప్రశ్నలు మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షలోని ప్రశ్నలతో సరిపోలినట్టు సీబీఐ అధికారులు వెల్లడించారు . ఇప్పటికే ఈ కేసులో పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. కులకర్ణి గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. కాగా, నీట్ ప్రశ్నాప్రతం లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, నాసిక్, పుణె, గురుగ్రామ్, అహిల్యానగర్ నుంచి తొమ్మిది మందిని సీబీఐ అరెస్ట్ చేసింది.

## 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్దాంతిక

అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్స్‌లర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్స్‌లర్ కావడానికి ఎలాంటి స్జబెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్స్‌లర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# పొదుపు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ

**ఆర్. వెంకట్ రాములు**

**ప్రజలను సౌకర్యాలు తగ్గించుకోమని తాను మాత్రం విదేశాలు తిరుగుతున్న మోడీ**

**75 సంవత్సరాల స్వతంత్రంలో పేదలు పేదలుగా ధనికులు ధనికులుగా పెరిగారు**

**గ్రామీణ వ్యవసాయ కూలీలకు పేదలకు పనులు దొరకటం లేదు**

**ఉపాధి హామీకి ఉరేసిన మోడీ ప్రభుత్వం**

**ఈనెల 18న రామన్నపేటలో బహిరంగ సభ**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్** పొదుపు పేరుతో ప్రజలను బిజెపి మోడీ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు విమర్శించారు. ప్రజలను సౌకర్యాలు తగ్గించుకోమని చెప్పి విదేశాల్లో మోడీ ఎంజాయ్ చేస్తున్నాడని వారు ఎద్దేవ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సుందరయ్య భవన్, భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ, 78 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా పెరిగిపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల గ్రామీణ వ్యవసాయ కూలీలు, పేదలు పని దొరకక కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోడీ అధికారం చేపట్టిన తర్వాత పోరాడి సాధించుకున్న అనేక హక్కులు, చట్టాలు కాల రాయబడుతున్నాయని ఆవేదనవెలిబుచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడే ఉపాధి హామీ పనిని విబి- జి రామ్ జి పథకముగా మార్చి చట్టానికి ఉరి వేశారన్నారు. రోజురోజుకు కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ పెరగడం వల్ల రిజర్వేషన్లు మొత్తం పోయి పేదలకు ఉన్న కాస్త ప్రభుత్వ ఉద్యోగాలు కూడా అందే పరిస్థితిలో లేవని అన్నారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వల్ల వ్యవసాయ కూలీలు వ్యవసాయే తర కార్మికులుగా మారారని, వారందరికీ ఉపాధి కోసం సమగ్ర చట్టాన్ని తీసుకొచ్చి పెరుగుతున్న దరుల కనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా పేదల సమస్యల పరిష్కారం కోసం, భూ పంపిణీ కోసం, ఉపాధి రక్షణ కోసం అన్ని వర్గాలను సమీకరించి పోరాటాలను కొనసాగిస్తామని వారు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మే 18న సాయంత్రం భారీ బహిరంగ సభ, 19న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి. జహంగీర్, వివిధ ప్రజా సంఘాల నాయకులకు పాల్గొంటున్నారని తెలిపారు. బహిరంగ సభలో, ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్, కూకుట్ల చుక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, చింతకాయల నరసింహ, కొండాపురం యాదగిరి, శ్రీనివాసరావు, రాపోతు పద్మ, మానే సాలయ్య, బొల్లేపల్లి కిషన్, ఎర్ర ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వలిగొండ మే 16 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులైన నల్ల నవీన్ కు 16,900, చిలకమర్రి సత్యం కు 34 వేలు, ఆముద శంకరయ్య కు 25 వేలు, పన్నాల వీణ కు 20 వేలు, తుడుమెళ్ళ ప్రకృతం కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల అనిల్, కసిరబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి



**వలిగొండ మే 16 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల మహిమాన్విత శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని దేవాలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం దేవాలయ గుట్టపైన భక్తులు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న దృశ్య బొక్క చంద్రకళ నర్సిరెడ్డి సహకారంతో కూల్ పెయింట్ ను వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కూల్ పెయింట్ వేయించిన దాతలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిత్యవసర ధరల పెరుగుదలపై ఉపాధి హామీ కూలీల నిరసన



**వలిగొండ మే 16 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువులైన డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదలపై వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడం వలన దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, నిత్యవసర వస్తువులైన పాలు, కూరగాయలు రవాణా చేసే వాహనాలపై తీవ్ర ప్రభావం పడి నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆయన మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి రాగానే దేశంలోని సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో ప్రజలను సమకూర్చు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొండ నరసయ్య, పాలకూర యాదయ్య, చిల్లర శంకరయ్య, పాలకూరల పద్మ, వెంకటమ్మ, బాలమ్మ, ఏనుగుల ఎల్లమ్మ, వల్లమల్ల యశోద, కీసర్ల అనిత, దొండ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కలపల్లి గ్రామ సభలో ఏకగ్రీవ ఎన్నికలు.

**కో-ఆప్షన్,ఎంఎన్ఆర్ఈజీఎస్ పర్యవేక్షణ కమిటీ సభ్యుల ఎంపిక.**

**డోర్నకల్ మే 16 సూర్య న్యూస్ :-** డోర్నకల్ మండల్ ముల్కలపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ మరియు ఎంఎన్ఆర్ఈజీఎస్ పర్యవేక్షణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ డిఎస్ కళావతి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కో-ఆప్షన్ మరియు ఎంఎన్ఆర్ఈజీఎస్ కమిటీ సభ్యులుగా జిక్కుల రాంబాబు, భూక్యా సుధర్ సింగ్ నాయక్, తులూరి శోభన్ బాబు, బండ్ల శాంతి, శిరసవాడ శ్రీను లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ డిఎస్ కళావతి జగదీష్ సూచించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపసర్పంచ్ రావుల మౌనిక రామకృష్ణ, వార్డు సభ్యులు ఇంజం రామకృష్ణ, తోట వీరయ్య, తేజవత్ లచ్చ, గూగులోతు సునీత ఉపేందర్, ఇట్టిమల్ల బిక్షం, భూక్యా మహేష్, చెన్నబోయిన లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు నంజల సురేందర్, డిఎస్ భిక్న నాయక్, బొజ్జ పాండ్రయ్య, డిఎస్ లక్ష్మణ్, భూక్యా బాపుచంద్, బండ్ల వెంకన్న, చెన్నబోయిన శేషయ్య పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు.

**ఆధునిక సాగుతో అధిక ఆదాయం సాధ్యం.**

**పంట వ్యర్థాలు కాల్చొద్దు  శాస్త్రవేత్తల సూచన.**



**డోర్నకల్ మే 16 సూర్య న్యూస్ :-**డోర్నకల్ మండలం చిలుకొడు గ్రామ రైతు వేదికలో నిర్వహించిన "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి రైతులకు కీలక సూచనలు చేశారు. ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే రైతులు అధిక దిగుబడితో పాటు మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారుతెలంగాణ ప్రభుత్వం రైతులకు భూసార పరీక్షలు, వ్యవసాయ పనిముట్లు ఉద్యాన పంటల ప్రోత్సాహక సబ్సిడీలు అందిస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు కృషి. చేస్తోందన్నారు. శాస్త్రవేత్తలు సూచించే మెలకువలను రైతులు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. కేవీకే మల్యాల శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని హెచ్చరించారు. పంట మార్పిడి విధానం పాటిస్తే భూమి సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అధికంగా పురుగుమందులు, యూరియా వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, కాన్సర్ వంటి వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధికారి అనిల్, సర్పంచ్‌లు చిర్రా వీరభద్రం, అనిల్, ఆత్మ డైరెక్టర్ అనంతరెడ్డి, ఏఏఓలు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కురవి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి సతీష్‌కు ఘన సన్మానం.

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన సిపిఐ నాయకులు.**




**డోర్నకల్ మే 16 సూర్యా న్యూస్:-** కురవి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి సతీష్ ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆయనమాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్ఐ  సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, టౌన్ కార్యదర్శి గురక రమేష్, దూదికట్ల సారయ్య, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ ప్రజలకు పోలీసుల హెచ్చరిక.

**ఆరుబయట నిద్రించే వారు అప్రమత్తంగా ఉండాలి.**

**చైన్ స్నాచింగ్ ఘటనలపై ప్రత్యేక నిఘా.**



**డోర్నకల్ మే 16 సూర్య న్యూస్:-** డోర్నకల్ మండల పరిధిలోని గ్రామపంచాయతీల ప్రజలకు పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేశారు. ఎండాకాలం నేపథ్యంలో పలువురు ప్రజలు రాత్రివేళ ఆరుబయట నిద్రిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చైన్ స్నాచింగ్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. విలువైన బంగారు ఆభరణాలు ధరించి బయట నిద్రించవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. రాత్రి సమయంలో గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. గ్రామాల వారీగా కేటాయించిన వీవోపీవోలు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని డోర్నకల్ సీఐ చంద్రమౌళి పత్రికా ప్రకటనలో తెలిపారు.

# భారత్‌లో కార్పొరేట్ ఆఫీసు తెరుస్తున్న 'స్టార్ బక్స్'

ప్రముఖ అంతర్జాతీయ కాఫీ చెయిన్ సంస్థ స్టార్‌బక్స్, భారతదేశంలో తన మొట్టమొదటి భారీ కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫీసు ప్రధానంగా టెక్నాలజీ సంబంధిత కార్యకలాపాలపై దృష్టి సారిస్తుంది. 2027 ఆర్థిక సంవత్సరంలో (అక్టోబర్ 2026 నుంచి) ఈ ఆఫీసు కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఖర్చులను తగ్గించుకోవడం, బాహ్య సంస్థలపై ఆధారపడటాన్ని నియంత్రించడమే లక్ష్యంగా స్టార్‌బక్స్ ఈ నిర్ణయం తీసుకుంది.

సంస్థ టెక్నాలజీ చీఫ్ ఆఫీసర్ ఆనంద్ వరదరాజన్ ఉద్యోగులకు ఇచ్చిన అంతర్గత సందేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. బయటి సర్వీస్ ప్రొవైడర్లపై ఆధారపడటం వల్ల అదనపు ఖర్చులు అవుతున్నాయని, సొంతంగా టెక్ బృందాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కార్యకలాపాలపై పూర్తి నియంత్రణ సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది చివర్లో కార్యాలయం ఏర్పాటు చేసే నగరాన్ని ఖరారు చేసి, ఆ తర్వాత నియామక ప్రక్రియను ప్రారంభించనున్నారు.

# మహిళ సాధికారతపై అవగాహన




**రామగిరి మే 16 సూర్య న్యూస్:-** కమాన్ పూర్ మండలంలోని కన్నాల, నాగారం, పెరపల్లి గ్రామాలల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కుట్టు మెషిన్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలపై, మహిళ హక్కులు, చట్టాలు, పర్సనల్ హైజీన్, టోల్ ఫ్రీ నెంబర్లు1098, 181, 14567, 155326, మిషన్ వాస్త్సల్య స్కీం యొక్క ఉపయోగం, బాల్య వివాహల నిరోధిక చట్టం, పోక్స్ చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు చట్టం, మహిళ, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ యొక్క సేవలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ కె. విజయ, ట్రైనర్లు బి.సునీత, సరోజన, పద్మ, గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీలో మంత్రి పొన్నం

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి**



**హనుమకొండ టౌన్ మే 16 సూర్య న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీలో సభ్యులుగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను నియమించిన సందర్భంగా శనివారం రోజు హైదరాబాదులోని వారి నివాసంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  దృష్టికి తీసుకెళ్లిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్త లు గరిగె రాజు, పెద్దమ్మ జితేందర్,మాజీ ధర్మకర్త పెద్దమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి యువజన, క్రీడల వారోత్సవాలు

## యువత విజయవంతం చేయాలి

## కలెక్టర్ చాహత్ భాజ్ పాయ్



**హనుమకొండ టౌన్ మే 16 సూర్య న్యూస్:-** హనుమకొండ జిల్లా యువతలో నైపుణ్యాభివృద్ధి, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 యాక్షన్ ప్లాన్లో భాగంగా మే18 నుండి మే 23 వ తేది వరకు "యువజన, క్రీడల వారోత్సవాలు" నిర్వహిస్తున్నామని హనుమకొండ కలెక్టర్ చాహత్ భాజుపాయ్ తెలిపారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మే 18న "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్ ఫిజికల్ లిటరసీ" కార్యక్రమాన్ని జిల్లా స్థాయి రన్‌తో ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మే 19న "కెరీర్, స్కిల్ డెవలప్‌మెంట్ డే" సందర్భంగా యువతకు ఉపాధి, నైపుణ్యాలపై శిక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మే 20న "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్" పేరిట క్విజ్, పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మే 21న "ప్లే పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే"లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.మే 22న "సర్వ్ అండ్ సపోర్ట్ యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ" కార్యక్రమం కింద క్రీడా మైదానాల శుభ్రత కార్యక్రమాలు చేపడతామన్నారు. మే 23న "ఉద్యోగ సాధన కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమంలో భాగంగా ఈనెల 8న నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందజేస్తామన్నారు. యువత ఈ వారోత్సవాల్లో చురుకుగా పాల్గొని అవకాశాలను వినియోగించుకోవాలని ప్రశాంత్ కోరారు.

# "రైతన్న కష్టం చూసే నాయకుడు ఎక్కడ".

## కథనానికి స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం.

### రైతుల ధర్నాతో కదిలిన యంత్రాంగం.

### మన్నెగూడెంలో నిలిచిన ధాన్యం తరలింపు ప్రారంభం.

### మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మద్దతుతో రైతులకు ఊరట.




సూర్య
రైతన్న కష్టం చూసే నాయకుడు ఎక్కడ?.
మన్నెగూడెం రైతుల ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి వర్గం విమర్శలు.

**డోర్నకల్ మే 16 సూర్య న్యూస్ :-** సీరోల్ మండలం మన్నెగూడెం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ఫలితాన్నిచ్చింది. రైతుల సమస్యపై ఆందోళనకు దిగిన నాయకులు ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తీసుకురావడంతో అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని లోడ్ చేసి దిగుమతి కేంద్రాలకు తరలించే ప్రక్రియను ప్రారంభించారు.గ్రామంలో ధాన్యపు బస్తాలతో నిండిన ట్రాక్టర్లు, వాహనాలు బారులు తీరగా రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. ఎన్నో రోజులుగా వర్షాల భయంతో ధాన్యం నిల్వ ఉంచి ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ చర్య ఊరటనిచ్చిందని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

# వానాకాలంలో సన్న రకాలను సాగు చేయాలి

## -వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సంపత్

**రామగిరి మే 16 సూర్య న్యూస్:-**వానాకాలంలో సన్న రకాలైన వరిని సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఓదెల సంపత్ సూచించారు.రామగిరి మండలం కల్వచర్లలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వానాకాలంలో వరి రకాలైన బిపిటి 5204, అర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638, జేజిఎల్1798, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూజి ఎల్ 962, డబ్ల్యూజిఎల్ 44 వంటి బోనస్ ఇచ్చే సన్న రకాలను సాగు చేయాలని సూచించారు. రైతులు తక్కువ యూరియా వాడడం వల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా నేలతల్లి ఆరోగ్యం కాపాడబడుతుందని చెప్పారు. అవసరం మేరకు మాత్రమే రసాయనాలు వినియోగించి ప్రకృతిని రక్షించాలని తెలిపారు. అదేవిధంగా వరితో పాటు ఇతర పంటలైన ఆయిల్ ఫామ్ సాగు చేయడం, పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయం పొందవచ్చని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగు చేయడం ద్వారా ఆరోగ్యమైన ఆహారాన్ని భావితరాలకు అందించవచ్చునని తెలిపారు. సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ అరవింద్, రైతుల పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం ఎక్కువ







**ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**

**98.30 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలు కళాశాలలవిద్యార్థులు**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 10,000 క్యాష్ అవార్డులు**

**విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఘన సన్మానం**

**ప్రభుత్వ పాఠశాలలోనే చదివి పైకొచ్చానని తెలిపిన ఆదనపు కలెక్టర్ భాస్కరరావు**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల జ్ఞాపకశక్తి పెంచెందుకు ఉదయం అల్పాహారం**

**ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలి**

**విద్యార్థులకు వెన్నెముకగా ప్రభుత్వ ఉపాధ్యాయులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్య విజయోత్సవం 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ముందుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు పదవ తరగతి అనేది జీవితంలో ఎదిగేందుకు మొదటి మెట్టు అయినందున ఇంతటితో విద్యార్థులు తమ కష్టాన్ని ఆపకుండా ఇంకా కష్టపడి జీవితంలో చదివితే భవిష్యత్తులో ఒక గౌరవప్రదం పొందే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్నారు. విద్యార్థులు మరింత మెరుగు పడే విధంగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో వ్యతిరేకంగా ఉద్బోధన కు ప్రభుత్వ విద్యార్థులు కనబరిచిన ఉత్తీర్ణత ఫలితాలు ఒక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఉత్తీర్ణత ఫలితాలు రికార్డు స్థాయిలో జిల్లా, మండల స్థాయిలో సాధించినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు అధికంగా జిల్లాలో 98.30% శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో 500 పై బడినవారు తక్కువ సంఖ్యలో ఉన్నారని అదే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలలు కంటే ఎక్కువ మంది విద్యార్థులు అధికంగా సాధించార న్నారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో విద్యారంగం మార్పు కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనుందన్నారు. ప్రభుత్వం విద్యపై పెద్దపీట వేసి విద్యారంగంలో మార్పు తేవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, నియోజక వర్గస్థాయిలో పబ్లిక్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన తదితర వాటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు , రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రీ ప్రైమరీ, ఇంగ్లీష్ మీడియం వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించభోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఒక లీడర్ షిప్ గా తీసుకొని ముందుకు పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించే తల్లిదండ్రులు మండలాలలో ఇతర తల్లిదండ్రులకు ఒక నిదర్శనమని వారు విద్యార్థి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఇంతటితో సంతృప్తి చెందకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య కారణమైన విద్యార్థులకు ముందుగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం క్యాష్ అవార్డ్స్,విద్యార్థి ,తల్లిదండ్రులకు సన్మానం చేయాలని ఆదేశించనైనద న్నారు. మన జిల్లాలో జిల్లా స్థాయిలో కనబరిచిన విద్యార్థులే కాకుండా మండల స్థాయి 1,2,3 వ స్థాయి టాపర్ల విద్యార్థులను కూడా ఎంపిక చేసి వారిని వారి తల్లిదండ్రులను సన్మానించాలని విద్యాశాఖ వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. నేను కూడా ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు ఒక ఉన్నత స్థాయిలో ఉన్నానని ఇది ఒక నిదర్శనంగా తీసుకొని ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, సన్న బియ్యం , మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి ఒక వెన్నుముకల ఉంటూ వారి చదువుకు అవసరమైన అన్ని సూచనలు చేస్తారన్నారు. మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థుల ఫోటోలను కరపత్రాల పై ప్రచురించి ప్రభుత్వ పాఠశాల లో ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం ప్రతి ఒక్క తల్లిదండ్రులు, విద్యార్థులు నిదర్శనంగా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల జ్ఞాపకశక్తి మెరుగు పరిచేందుకు ఉదయం అల్పాహారం కూడా మొదలుపెట్టనుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పుస్తకాలు, షూ , స్కూల్ యూనిఫామ్ తదితరవి ప్రభుత్వం ఉచితంగా అందించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాలు ఒక ఇన్స్పిరేషన్ గా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ కోరారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.10 వేల క్యాష్ అవార్డులు అందించి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. తదుపరి మండల స్థాయిలో మండలానికి 3 టాపర్లను ఎంపిక చేసిన 51 మంది విద్యార్థిని, విద్యార్థులను శాలువా మెమెంటోళతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 90 శాతం పైన ఫేస్ రికగ్నైజేషన్ కనబరిచిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సాహితి, టీజీవో అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, ఎంఈవోలు,ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి




**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జూన్ 24 నుంచి జులై 25 వరకు ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ఇంటింటి సర్వే నిర్వహణ**

**ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్** జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (సర్ ) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకా రెడ్డి ,ఆర్డీఓ కృష్ణా రెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.జూన్ 15 నుంచి 22 వరకు ఈ ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభానికి ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని, జూన్ 24న ప్రారంభమయ్యాక బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి, ఫారాలను పంపిణీ చేయాలన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలనిసూచించారు.ప్రముఖుల పేర్లు తప్పాయనే సంచలన వార్తలు రాకుండాచూడాల న్నారు.ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలనిసూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.అలాగే ఐటీ బృందానికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, బీఎల్ఓలు మొబైల్యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి, మండల తహసిల్దార్లు, సంబంధిత అధికారులకు పాల్గొన్నారు.



## ఈసారి ముందే రుతుపవనాలు..

## కానీ 'ఎల్ నినో' గండం!

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు, ఈసారి మే 26నే తీరాన్ని పలకరించనున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇటీవల ప్రకటించింది. మే 28 నాటికి పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే, ఈ సానుకూల వార్తతో పాటే ఓ ఆందోళనకరమైన అంశం కూడా ఉంది. ఎల్ నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ తన తొలి దశ అంచనాలో, జూన్-సెప్టెంబర్ మధ్య వర్షపాతం 92 శాతం మాత్రమే నమోదై, సాధారణం కంటే తక్కువగా ఉంటుందని పేర్కొంది. రుతుపవనాలు ముందుగా రావడం, మొత్తం వర్షపాతానికి ప్రత్యక్ష సంబంధం ఉండదని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం





**సకల దోష నివారణార్థం అమావాస్యని పురస్కరించుకొని స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హవనం**

**అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**

**వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

**శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు**

**శ్రీ స్వామివారి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించిన 5000 మంది భక్తులు**

**స్వామివారిని దర్శించుకుని ఆనంద పరవశులయిన భక్తులు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.సకల దోష నివారణార్థం అమావాస్యని పురస్కరించుకొని స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హవనం. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృత ములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చార ణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా 5000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.



# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై సీపీఐ నిరసన.

**ఆటోకు తాళ్లు కట్టి గుంజుతూ వినూత్న ఆందోళన.**

**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై నల్లు సుధాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు.**

డోర్నకల్ మే 16 సూర్య న్యూస్ :- కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, సిఎన్జి ధరలను పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారంగా మారిందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అసమర్థ ఆర్థిక విధానాల ఫలితంగానే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో గుడి సెంటర్ వద్ద పెరిగిన ఇంధన ధరలకు నిరసనగా ఆటోకు తాళ్లు కట్టి గుంజుతూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సుధాకర్ రెడ్డి, మోడీ పాలనలో పేద ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని, పైగా సామాన్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని రుణమాఫీల రూపంలో లాభపరిచారని, మరోవైపు పేదలపై ధరల భారం మోపుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు కడుపునిండా భోజనం చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంక్షేమ చర్యలు చేపట్టకుండా పెట్రోల్, డీజిల్,



గ్యాస్ ధరలను పెంచడం దుర్మార్గమని అన్నారు. ఇంధన ధరల పెంపుతో రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా అన్ని వస్తువుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడం వెంకన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, టి.రమేష్ బాబు, జున్ను ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ మొదటి బ్యాచ్ ముగింపు

### ట్రైనర్ రేష్మకు సన్మానం



రామగిరి మే 16 సూర్య న్యూస్;- రామగిరి మండలం రాజాపూర్ లో మహిళల స్వయం ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మొదటి బ్యాచ్ విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో గ్రామంలోని మహిళలకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి బ్యాచ్ ముగిసిన సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళలకు ఎంతో ఓపికతో, నైపుణ్యంతో కుట్టుపని నేర్పించిన ట్రైనర్ రేష్మను సర్పంచ్ దంపతులు, మొదటి బ్యాచ్ మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించాలనే సంకల్పంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ ఉచిత కుట్టు శిక్షణను ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటి బ్యాచ్‌లో శిక్షణ పొందిన మహిళలంతా ఇప్పుడు సొంతంగా కుట్టుకుంటూ ఉపాధి పొందే స్థాయికి రావడం సంతోషకరమన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొదటి బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ కు ఘన సన్మానం

రామగిరి మే 16 సూర్య న్యూస్:-రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్న మారేపల్లి ప్రశాంత్ బదిలీపై వెళు_న్న సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. బ్యాంకులో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించిన ప్రశాంత్ ను ఖాతాదారులు అభినందించారు. మారేపల్లి ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, వేగోళపు సత్యనారాయణ గౌడ్, గుండం రవి, తీగల శ్రీధర్, బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, రాజు, కే. రాజారామ్, శ్రీహరి, ఎం. ప్రత్యూష (క్యాషియర్), కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన డిసిసి కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్



రామగిరి మే 16 సూర్య న్యూస్:- రామగిరి మండలం బుధవారంపేటలో శనివారం శీలం రాజు ఇంటి నుండి శీలం సదయ్య మన్నెపు వాడ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పరమైన ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నూరి రవీందర్, వార్డు సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, శీలం రాజేంద్ర ప్రసాద్, ఎంజాల సతీష్, కన్నూరి కనకయ్య, ఎంజాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన అభివృద్ధిలో భూ నిర్వాసితులు, రైతులకు న్యాయం చేయాలి



యాదగిరిగుట్ట మండల మే 16 సూర్య న్యూస్ :- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణలో భూములిచ్చిన తమకు న్యాయం చేయాలని రైతులు, భూ నిర్వాసితులు శనివారం ఈవో కు వినతి పత్రం ఉందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ వెనుక భాగంలో ఉన్న తమ భూములను దేవస్థానంకు ఇస్తే మాకు వ్యాపారం చేయుటకు దుకాణాలు, కొండపై దేవస్థానంలో ఉద్యోగాలు అందిస్తారనే ఆశతో ప్రభుత్వ ఆదేశాలను విస్మరించకుండా కోట్ల రూపాయల విలువచేసే భూములను అప్పగించామని మాకు ప్రభుత్వ పరిహారం కింద తీసుకున్న భూమికి మాత్రం డబ్బులు అందజేశారు కాని ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మా కుటుంబీకులకు జీవనోపాధి లేకుండా పోయిందని బ్రతుకు తెరువు కోసం సొంత ఊరు విడిచి దూరంగా కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నామన్నారు. భూములు కోల్పోయి వ్యవసాయం లేక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని మేము ఇచ్చిన భూములలో దేవస్థాన వ్రత మండపాలు, వాహన పూజ, అన్నదాన కాంప్లెక్స్, హెలిపాడ్, గోదాం, వాహనాల పార్కింగ్ వంటివి ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కలుగచేస్తున్నారు కానీ భూ నిర్వాసితులమైన మేము రోడ్డున పడ్డామన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు ఇరువైపులా ఇండ్లు దుకాణాలు కోల్పోయిన వారికి భూమిపై ఇంటిపై వెలకట్టి ప్రభుత్వ పరిహారంతో (డబ్బులతో) పాటుగా ఉండటానికి నివాస స్థలం, కొండ వెనుక భాగంలో దుకాణాలు ఇచ్చినట్లు, కొండ వెనుక భాగంలో దుకాణాల సముదాయాలను కొండపై దుకాణాలు, ఉద్యోగ ఉపా అవకాశాలు కల్పించాలని విన్న వించుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.నాగరాజు, నర్సింహా, రాములు, ఆర్.మత్స్యగిరి పాల్గొన్నారు.

# అదనపు ఖర్చులను తగ్గించాలి

### -జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు



రామగిరి మే 16 సూర్య న్యూస్:- బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అదనపు ఖర్చులను తగ్గించాలని సింగరేణి సంస్థ రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్జి3, ఏపీఏ ఏరియా విభాగధిపతులు, వివిధ గనుల అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భద్రత, ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమం, మొదలగు అంశాలపై అదనపు ఖర్చును తగ్గించడంపై చర్చించారు. సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని అన్ని గనుల, విభాగాల్లో వీలైనంతవరకు అదనపు ఖర్చులను తగ్గించడానికి ప్రణాళికలను రూపొందించుకొని, తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జిఎంలు బివి.సత్యనారాయణ, బండి సత్యనారాయణ, ఐఈ డిజియం బి.టి.మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, కె.జనార్ధన్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, సిహెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, ఐటీ డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీ హర్ష, మేనేజర్లు పాపయ్య, సంపత్ కుమార్, యాదగిరి లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ కీలక కమాండర్ హదాద్ మృతి

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలోని హమాస్ సాయుధ విభాగాధిపతి ఇజ్ అల్ హదాద్ మృతి చెందాడు. అతను మృతి చెందినట్లు హమాస్ కూడా ధృవీకరించింది. తాము చేసిన దాడుల్లో హమాస్ కీలక నేత మృతి చెందినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్ అల్ హదాద్ 2023 అక్టోబర్ 7వ తేదీన జరిపిన దాడులకు సూత్రధారుల్లో ఒకరిగా పేర్కొంది. ఈ దాడుల్లో అతడి భార్య, కుమార్తె కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హమాస్ కీలక నేత మొహమ్మద్ సిన్వర్ మృతి తర్వాత ఆయన బాధ్యతలను హదాద్ తీసుకున్నాడు. ఇజ్రాయెల్ రక్షణ దళాలపై దాడులకు వ్యూహరచన చేయడంలో హదాద్ కీలకంగా వ్యవహరించాడు.

# ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాల ఏర్పాటుపై అధికారుల నజర్...





### మితిమీరుతున్న విగ్రహాల ఏర్పాటు పై అధికారుల షోకాస్ నోటీసులు

### మండల కేంద్రంలోని అశ్వాపురం లో జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు

**అశ్వాపురం మే 16 సూర్య న్యూస్:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని మండల కేంద్రమైన అశ్వాపురం లో కొత్తగూడెం మణుగూరు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి డివైడర్ ల క్రాసింగ్ ల వద్ద ఒక నెల రోజుల నుండి శనివారం తెల్లవారుజాము వరకు సంబంధిత శాఖల అధికారుల అనుమతులు లేకుండా జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు పై మండల ప్రజలు విస్తూ పోతున్నారు. మండల కేంద్రంలో మొదటగా తాసిల్దార్ కార్యాలయం ప్రధాన వీధిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. అవిగ్రహాన్ని అక్కడనుండి తరలించి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి డివైడర్ ల పై ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఏర్పాటు చేసిన 15. 20 రోజుల తర్వాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజామున దొడ్డి కొమరయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో ఈ విగ్రహాల ఏర్పాటుపై వివిధ రకాలుగా సంభాషించుకుంటున్నారు. సోషల్ మీడియా లో మరి కొంతమంది జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయా శాఖల అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన రాజకీయ నాయకులకు శనివారం నాడు షోకాజ్ నోటీసులు అందజేశారు. వారం రోజుల్లో ఆ విగ్రహాలు తొలగించాలని లేనిపక్షంలో అవిగ్రాల ఏర్పాటు చేసిన నాయకులకు పై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

**నెల రోజులుగా నడిరోడ్డుపై విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు..?** నెల రోజులుగా మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డుపై వివిధ కుల సంఘాల నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే చోద్యం చూస్తున్నారా అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న నాయకులకు ఏమిటి ఇంత ధైర్యం...??? విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి కాడ ప్రధాన రహదారిపై విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే నైట్ పెట్రోలింగ్ చేసే పోలీసులు ఏం చేస్తున్నట్లు అని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నడిరోడ్డుపై ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన పై ఆదిలోనే చర్యలు చేపట్టినట్లయితే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు కదా అని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెట్రోలింగ్ చేసే పోలీసులు ఆర్ అండ్ బి శాఖాధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే విగ్రహాల ఏర్పాటు నిలిచిపోయేది కదా. సరే పోలీసులు సమాచారం ఇవ్వకున్నా... ఆర్ అండ్ బి అధికారులైన ఈ విగ్రహాల ఏర్పాటు చేసిన కుల సంఘాల నాయకులపై మొదట్లోనే చర్యలు చేపడతామని ఆర్ అండ్ బి శాఖ అధికారులు నోటీసులు జారీ చేసి హెచ్చరించినట్లయితే నాయకులకు ఇంత ధైర్యం వచ్చేది కాదు... ఈ విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలతో ప్రధాన రహదారి రద్దీగా ఉంటుంది. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు...? విగ్రహాలు ఏర్పాటు చేసిన కుల సంఘాల నాయకులదా.... చోద్యం చూస్తున్న ఆయా శాఖల అధికారులదా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే త్వరలోనే మరి కొంతమంది జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు కూడా ఆయా కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు కూడా వారి వారి ఏర్పాటు చేసుకుంటున్నారు అని విశ్వసనీయ సమాచారం... ఇప్పటికైనా ఆయా శాఖల ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



**రామగిరి మే 16 సూర్య న్యూస్:-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం రాత్రి రత్నాపూర్ (నాగపల్లి క్రాస్ రోడ్డు)చెందిన మదీనా చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ మహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ కుమార్తె వివాహ వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి రాజమల్లు, ఆరేపల్లి శ్రీనివాస్, కొండవెన ప్రభాకర్, రామగిరి మండల ఆర్ఎంపి సంఘం అధ్యక్షుడు బొద్దుల జగన్, శ్రీరామ మెడికల్ స్టోర్ ప్రొప్రైటర్ బొద్దుల సురేష్ పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎన్ఎఫ్డిబి పోర్టల్ లో నమోదు చేసుకోవాలి

**-ఉపసర్పంచ్ ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కలవేన శ్రీకాంత్ ముదిరాజ్**



**రామగిరి మే 16 సూర్య న్యూస్:-** మత్స్యకారుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పొందాలంటే ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా ఎన్ఎఫ్డిబిపోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాజాపూర్ ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఈ నెల 23వ తేదీ చివరి గడువు అని, మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు.**

**ప్రభుత్వ గుర్తింపు:-** రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అధికారిక ప్రభుత్వ గుర్తింపు కార్డు లభిస్తుంది.

**నేరుగా సబ్సిడీలు**సబ్సిడీలపై వలలు, టూ వీలర్ వెహికల్స్, మొబైల్ ఫిష్ ఔట్లెట్స్, ఇన్సులేటెడ్ వెహికల్, ఇతర పరికరాలను పొందే అవకాశం ఉంటుంది.

**భీమ సౌకర్యం:-** ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుంది. ఇది మత్స్యకారు కుటుంబాలకు భరోసానిస్తుంది.

**ఆర్థిక సహాయం:-** బ్యాంకు లోన్లు, కిసాన్ క్రెడిట్ కార్డులు సులభంగా మంజూరు అవుతాయి.

**భవిష్యత్తు పథకాలు:-** రాబోయే కాలంలో ప్రభుత్వ అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ ప్రాధాన్యత అవుతుంది.

**నమోదు చేసుకోకపోతే కలిగి నష్టాలు:-** ప్రభుత్వం అందించే రాయితీలు, సబ్సిడీలు కోల్పోయే ప్రమాదం ఉంది. అధికారిక రికార్డుల్లో మత్స్యకారుడిగా గుర్తింపు ఉండదు. ప్రమాదవశాత్తు ఏదైనా జరుగుతే భీమ సాయం అందడం కష్టమవుతుంది. మత్స్యకారుల ఖచ్చితమైన సంఖ్య ప్రభుత్వానికి తెలియకపోవడం వల్ల హక్కుల సాధనలో వెనుక పడే అవకాశం ఉంది.

**దరఖాస్తు విధానం:-** ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకొని మత్స్యకారులు తమ ఆధార్ కార్డు, మత్స్యశాఖ గుర్తింపు కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తో వెంటనే మీ సమీపంలోని మీసేవ కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలని కోరారు. మన హక్కులను కాపాడుకుందాం.. మన వృత్తిని గౌరవించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**సామాన్యులపై ఆర్థికభారం మోపొద్దు**

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు**



**అశ్వాపురం మే 16 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం, మోడీ పాలనలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ పై 3 రూపాయలు పెంచడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డీజిల్, పెట్రోల్ దరల పెరుగుదల వల్లనిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని, దీనివల్ల సామాన్య ప్రజలపై మోయలేని ఆర్థిక పెనుభారం పడుతుందన్నారు. మొన్న జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ముందే చెప్పారని, ఎన్నికల అనంతరం బిజెపి సర్కారు రేట్లు పెంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోతురుమలగూడెం సర్పంచ్ కుంజా జాన్, సితారామపురం సర్పంచ్ సప్కా పిచ్చయ్య. బట్టీల గుంపు సర్పంచ్ సరిత, అమెర్ద గ్రామ ఉపసర్పంచ్ అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకా రాములు, కందుల లక్ష్మణ్, బారాజు సంపత్ , మాదినేని రాంబాబు, వెంకటేశ్వర్లు, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కను వెంబడిస్తూ వెళితే... 18,000 ఏళ్ల నాటి అద్భుతం బయటపడింది!

ఒక కుక్కను అనుసరిస్తూ వెళ్లిన కొందరు కుర్రాళ్లు, యాదృచ్ఛికంగా 18,000 ఏళ్ల నాటి అద్భుత కళా ప్రపంచాన్ని కనుగొన్నారు. ఈ సంఘటన 1940 సెప్టెంబర్ 12న ఫ్రాన్స్‌లోని మాంటిగ్నాక్ సమీపంలో చోటుచేసుకుంది. నలుగురు స్థానిక కుర్రాళ్లు తమ కుక్క 'రోబో'ను అనుసరిస్తూ అడవిలోకి వెళ్లారు. అక్కడ చెట్ల మధ్య ఉన్న ఒక చిన్న రంధ్రంలోకి అది పడిపోవడంతో, దాన్ని కాపాడేందుకు వారు ఒక దీపంతో లోపలికి ప్రవేశించారు. సుమారు 98 అడుగుల పొడవున్న మార్గంలో ప్రయాణించిన తర్వాత, వారికి గోడలపై అద్భుతమైన చిత్రాలు కనిపించాయి. ఎద్దులు, గుర్రాలు, జింకలు వంటి జంతువుల చిత్రాలతో నిండి ఉన్న ఆ గుహను చూసి వారు ఆశ్చర్యపోయారు. ఆ గుహే "లాస్కాక్స్" (ఝంఏఝబ×)గా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ గుహలో సుమారు 680 పెయింటింగ్స్, 1,500కి పైగా చెక్కడాలు ఉన్నాయి.

## భీమేశ్వర స్వామి సన్నిధిలో శని జయంతి విశేష పూజలు

**భారీగా తరలివచ్చిన భక్తులు**



**వేములవాడ టౌన్ మే 16 సూర్యా న్యూస్ :-** వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శని అమావాస్య, శని జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శనివారం అమావాస్య రావడం, దానికి తోడు శని జయంతి కూడా కావడంతో ఈ రోజుకు విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యత చేకూరింది. ఈ నేపథ్యంలో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. శని జయంతిని పురస్కరించుకుని ఆలయంలోని శ్రీ శనేశ్వర స్వామివారికి అర్చకులు తైలాభిషేకం నిర్వహించారు. భక్తులు స్వామివారికి నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఏలినాటి శని, అష్టమ శని వంటి గ్రహదోషాలు తొలగి, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాటు సుఖశాంతులు కలగాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నవగ్రహాల చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు చేసిన భక్తులు, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిలో "జై హనుమాన్.. జై జై శ్రీరామ్" నామస్మరణతో ప్రదక్షిణలు చేశారు. శని ప్రభావ నివారణకు ఆంజనేయ స్వామి దర్శనం విశేష ఫలితాలను ఇస్తుందని ఆలయ పురోహితులు పేర్కొన్నారు. అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహా మంగళహారతులు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం "ఓం నమఃశివాయ" నామస్మరణతో మారుమోగింది. భక్తులు కోడె మొక్కులతో పాటు వివిధ రకాల మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శని జయంతి నాడు శనేశ్వర స్వామిని నిష్ఠతో ఆరాధిస్తే కష్టాలు తొలగి, జీవితంలో విజయాలు సిద్ధిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. శని అమావాస్య పురస్కరించుకుని ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని రకాల ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## పెళ్లికి రూ.10.000 ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ హాకీము

**కామారెడ్డి జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్ :-** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామంలో రవుఫ్ కూతురు అల్ఫియా పెళ్లికి పొతంగల్ మండల బిఆర్ఎస్ నాయకుడు, సామాజిక కార్యకర్త డాక్టర్ హకీమ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్లాపల్లి ఆబాది ప్రెసిడెంట్ మజీద్ నాకు సమాచారం ఇవ్వడం జరిగింది. రావూఫ్ ఆరోగ్యం పరిస్థితి బాగా లేకపోవడం ఈ పరిస్థితుల్లో తన కూతురు పెళ్లికి తనకు తోచిన సహాయం అందజేశానని తెలిపారు. డాక్టర్ హకీమ్ కు గ్రామస్తులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామం తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ ప్రెసిడెంట్ యూసుఫ్ అహ్మద్, ఇస్మాయిల్, జునేద్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళలు, పిల్లల సంరక్షణ, సామాజిక బాధ్యత, బాల్య వివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణాపై అవగాహన




**కామారెడ్డి జిల్లా బ్యూరో మే 15 సూర్య న్యూస్ :-** కామారెడ్డి లోని మహిళా సమైక్య భవన్ లో శనివారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మహిళలు, పిల్లల సంరక్షణ, సామాజిక బాధ్యత, బాల్య వివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏపీఎం శ్రీనివాస్, ఐకేపీ మహిళలు వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళా సంఘాలు అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం

పోలీస్ కళాబృందం ఇన్చార్జి, హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ శేషారావు, పిసిలు. ప్రభాకర్, సాయిలు పాటల మాటల ద్వారా వివరించి కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, ఇన్స్పెక్టర్స్ రామన్, ఏ ఎచ్ టీ యూ పీసీ రాజేందర్, కామారెడ్డి షి టీమ్ సభ్యులు డబ్ల్యూ వి సి సౌజన్య, పీసీ భూమయ్య, డి ఎల్ ఎస్ ఏ స్టాఫ్ పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా చింతపండు వెంకటేష్ ఎన్నిక



**ఆలేరు మే 15 సూర్యా న్యూస్ :-** ఎమ్మెల్సీ, తెలంగాణ బిల్లు రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కొమిరిశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడిగా చింతపండు వెంకటేష్, ఆలేరు పట్టణ అధ్యక్షుడిగా చెక్క రవి ని నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతపండు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికారం పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు పార్టీని ఆలేరు మండలంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని, పార్టీ బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మహిళా అధ్యక్షురాలు చింత కింది కీర్తి, సునీత, లూనావత్ నరేందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నవీన్ నాయక్, సంగురాజు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



## భూపతి రామయ్య కుటుంబానికి బిర్ల ఫౌండేషన్ 50 కేజీల బియ్యం సహాయం



**రాజపేట మే 16 సూర్యా న్యూస్ :-** రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన భూపతి రామయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, బీర్ల, అనిత, ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం భూపతి, రామయ్య కుటుంబానికి వారి నివాసంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ అందజేశారు, ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మదర్ డైరి పాల సంఘం చైర్మన్ నారెడ్డి యాకుబ్ రెడ్డి, ఉప సర్పంచ్ జూకాంటి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సుంకరి రాజ్ కుమార్, చిట్యాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు,

## పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి : కీలుకానీ లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ మే 16 సూర్య న్యూస్ :-** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిజిఎస్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. త్వరలో పెరుగుదల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై, చిన్న పరిశ్రమలపై భారాలు మోపడం దుర్మార్గమని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. డీజిల్. పెట్రోల్. గ్యాస్. ధరలు పెంచడంతో నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు చిన్న మధ్య తరగతి పరిశ్రమలు దెబ్బతిని వాటిలో పనిచేసే కార్మికుల ఉపాధి అవకాశాలు పోతాయని అన్నారు. కార్మిక వర్గంపై ధరల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు లేక పని గంటలు అమలు చేయక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క పెట్రోల్, డీజిల్ ధరల భారం మోపడం సరికాదన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్, డీజిల్ భారం మోపిందని విమర్శించారు. గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని ప్రజలు మొత్తుకుంటుంటే పెంచమని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రజలపై బారాలు మోపడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చిన తర్వాత పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించు కోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు. ఈ.దేవదానం, కే శీను, నర్సింలు, వీరేష్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని మంజునాథ వైన్స్ తనిఖీలు

### కొత్త మద్యం షాపులో పాత మద్యం అమ్మకాలు

### 14 రకాల కు చెందిన 198 మద్యం బాటిళ్ల సీజ్



**సిటీ క్రైమ్ బ్యూరో మే 16 సూర్య న్యూస్ :-** ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని మంజునాథ వైన్స్ లో హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ మహేష్ సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 2023 -25 మద్యం పాలసీకి చెందిన మద్యం బాటిల్లు అమ్మకాలు జరుపుతున్నట్లుగా గుర్తించారు. మద్యం షాప్ యజమాని ఇంట్లో తనిఖీలు నిర్వహించగా ఇంట్లో 14 రకాల 198 మద్యం బాటిల్లు ను సీజ్ చేశారు. సీజ్ చేసిన మద్యం బాటిళ్లను చిక్కడపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ మహేష్ తెలిపారు.

## రెవెన్యూ డివిజన్లోని ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా




**హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్ :-** జిల్లాలోని రెవెన్యూ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల డివిజన్లలో ప్రజల దరఖాస్తులను స్వీకరించే దిశగా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు తమ సమస్యల యొక్క దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ అధికారికి అందచేయవచ్చుని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి : కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ టౌన్ మే 16 సూర్య న్యూస్ :-** యువత మత్తు పదార్థాలకు జోలికి వెళ్లొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శనివారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలు,సైబర్ క్రైమ్, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, మహిళలపై వేధింపులు, సిసి కెమెరాల ఏర్పాటు లాంటి అంశాలపై జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారం మారుతుందని, ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తం వుండాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ గమ్యాస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని, రాష్ట్రంలో మహిళల భద్రత కోసం షీ టీం ఏర్పాటు చేయబడిందని, నేరాల నియంత్రణ కోసం ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ ఏ.మహేందర్, ఎస్.ఐలు దేవేందర్, రవి, డాక్టర్లు ప్రహసీత్, ప్రశాంత్, సామాజిక వేత్త ఆచార్య హసన్ పర్తి మండల సర్పంచులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్

### యువకుడు మృతి.

### తానంచెర్ల శివారులో విషాదకర రోడ్డు ప్రమాదం



**డోర్నకల్ మే 16 సూర్య న్యూస్ :-** మరిపెడ మండలం లోని తానంచెర్ల శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం కొప్పోలు గ్రామానికి చెందిన పర్వతం నరేష్ మరిపెడ లోని ఓ ఫర్నిచర్ దుకాణంలో పని ముగించుకుని తన బైక్ పై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో తానంచెర్ల వద్ద వెనుక వైపు నుంచి బస్సు వస్తుండగా, అదే సమయంలో మొక్కజొన్న పొట్టు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా రోడ్డు దాటేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. దీంతో వేగంగా వస్తున్న నరేష్ బైక్ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అస్మిత ఉమెన్స్ లీగ్ రోయింగ్ ఛాంపియన్ షిప్ 2026లో పతకాలతో మెరిసిన తెలంగాణ

### గోరఖ్‌పూర్‌లో తెలంగాణ రోయర్ల సత్తా సబ్ జూనియర్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం



**స్పోర్ట్స్ బ్యూరో మే 16 సూర్య న్యూస్ :-** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్‌పూర్‌లో మే 12 నుండి 16 వరకు నిర్వహించిన అస్మిత మహిళల లీగ్ రోయింగ్ పోటీలలో తెలంగాణ రోయింగ్ క్రీడాకారిణులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. యు-15 గర్ల్స్ పెయిర్ విభాగంలో కె.లావణ్య, ఎస్.దేవేంద్రమ్మ జోడీ స్వర్ణ పతకాన్ని సాధించింది. యు-15 గర్ల్స్ డబుల్ స్కల్ విభాగంలో ఏ.వర్షిత, ఛే.ధాత్రి జోడీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. యు-15 గర్ల్స్ ఫోర్ విభాగంలో ఎం.నిత్య, నిహారిక, ఉమామహేశ్వరి, ఆర్.తారుణి జట్టు రజత పతకాన్ని గెలుచుకుంది. లైట్ వెయిట్ మహిళల డబుల్ స్కల్ విభాగంలో మనూష, దీక్ష జోడీ రజత పతకాన్ని సాధించింది. మహిళల పెయిర్ విభాగంలో సంగీత, నైనా జోడీ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. యు-19 మహిళల డబుల్ స్కల్ విభాగంలో రోషిబినా దేవి, స్వేవియా హైస్నామ్ జోడీ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయాలతో తెలంగాణ జట్టు యు-15 ఓవరాల్ ఛాంపియన్‌షిప్ను గెలుచుకోగా, "హైదరాబాద్ క్వీన్స్"గా ప్రత్యేక గుర్తింపు పొందింది. అదేవిధంగా సబ్ జూనియర్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సైతం తెలంగాణ కైవసం చేసుకుంది. పోటీల ముగింపు కార్యక్రమానికి గోరఖ్‌పూర్ ఎంపీ మరియు సినీ నటుడు రవి కిషన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు అందజేశారు. తెలంగాణ కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా చాటిన రోయింగ్ క్రీడాకారిణులను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ మిథున్ రెడ్డి అభినందించారు. అలాగే అసోసియేషన్ కార్యదర్శి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇస్మాయిల్ బేగ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## సిరోలు మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి



**సిరోలు మే 16 సూర్య న్యూస్ :-**సిరోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంద్ర సంతోష్ ఆధ్వర్యంలో మండల ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి విడుదలైంది. ఎండాకాలం సందర్భంగా గ్రామాల్లో చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రిస్తున్న నేపథ్యంలో, ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న చైన్ స్నాచింగ్ ఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. వేసవికాలం కారణంగా గ్రామాల్లో ప్రజలు ఇళ్ల బయట నిద్రిస్తున్నారని తెలిసి, భద్రత దృష్ట్యా ఎవరూ ఆరుబయట నిద్రించవద్దని పోలీసులు కోరారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శుల సమక్షంలో ఊరు సాటింపు నిర్వహించి, గ్రామ ప్రజలు ఎవరూ బయట నిద్రించకుండా తగు సూచనలు చేయాలని, భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామస్తుల సహకారం, యువత ప్రోత్సాహంతో ఎట్టి అసాంఘిక కార్యకలాపాలు గాని, దొంగతనాలు గాని జరగకుండా పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ గ్రామ భద్రతకు సహకరించాలని సిరోలు పోలీసులు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. గ్రామ భద్రత ప్రజల శ్రేయస్సు కోసం సిరోలు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ మే 16 సూర్య న్యూస్ :-** నిన్న కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పైన రూ.3 చొప్పున పెంచడాన్ని నిరసిస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయం నుండి ఆటో ట్రాలీని తాడుతో లాగుతూ నిరసన తెలియజేసి అనంతరం చివరి బస్ స్టాప్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దురదృష్టి లేకపోవడం వల్లనే నేడు దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని, గత పది సంవత్సరాల నుండి బ్యారెల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా పెట్రోల్ కంపెనీలు లాభాలు అర్జించి నేడు రెండు నెలలోనే నష్టాలు పేరుతో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం తుగ్లక్ చర్యని వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరడం జరిగింది. అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి మోడీ రష్యా నుండి చమురు కనుగోలును తగ్గించడం వల్లే ఈ సమస్య ప్రధాన కారణమని, మోడీ తన స్నేహితుడైన ఆదానిని రక్షించడానికి దేశ విదేశాంగ విధానాన్ని, దౌత్య నీతిని ట్రంప్ కు దాసోహమై దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చమురు బారెల్ ధర బిజెపి ప్రభుత్వంతో పోల్చుకుంటే ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ హయాంలో పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువ ఉండేదని కానీ బిజెపి ప్రజల కోసం చేస్తున్నానని చెప్పి పెట్రోల్ డీజిల్ ధరలను 100 రేట్లు పెంచడం వెనకాల మోడీ బిజెపి ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ల కోసమే పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు తిరుగుబాటు చేయకుండా మతము, జై శ్రీరామ్ పేరుతో చేసే రాజకీయాలు ఎల్లప్పుడు పనిచేయవని అదే జైశ్రీరామ్ పేరుతోటి ప్రభుత్వం నష్టాలను భరించి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి నాయకత్వం వహించగా మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, శ్రీనివాస్ చారి నాయకులు గుర్రప్ప, శ్రీనివాస్, రవి, ముసలయ్య, ఇమామ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల గడ్డివాము దగ్ధం



**ఆలేరు మే 16 సూర్య న్యూస్ :-** ఆలేరు మండలం కేంద్రంలోని కొల్లూరు గ్రామంనికిచేందన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, రైతు గంగరాజు రామకృష్ణ వ్యవసాయ బావి, దగ్గర మధ్యాహ్నం 3:30 గంటల నిమిషాలకు 11 కె,వి విద్యుత్తు సార్క్ సర్క్యూట్ కావడంతో గడ్డివాము దగ్ధమైంది సుమారు, రూ.50వేల నష్టం వాటిల్లింది 300 నుండి, 400 గడ్డి, మోపులు నష్టమైందని రైతు గంగరాజు రామకృష్ణ, ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకులు వారి వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి గడ్డివామును పరిశీలించినారు, రైతు గంగరాజు రామకృష్ణ కన్నీరుతో ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజన్,ఎస్సై అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ సిబ్బంది, వలిగొండ కరుణాకర్, ఫైర్ మెన్ నేతృత్వంలో లీడింగ్ ఫైర్ మాన్, జి రామకృష్ణ, ఎం మహేందర్ రెడ్డి ఫైర్ మాన్,జి మల్లికార్జున్, డ్రైవర్ ఆపరేటర్ మంటలు ఆరిపారు, విద్యుత్ శాఖ సిబ్బంది, జేఎల్ఎంలు, బిజన, శ్రీకాంత్ దూడల సాయికిరణ్ గౌడ్, దుపటీ, సత్యం గౌడ్, కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం, సుధా శీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ ఎంపీటీసీ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ సర్పంచి పిల్లలమర్రి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, వారు మాట్లాడుతూ, రైతులు అప్రమత్తంగా ఉండాలని కరెంటు వైర్లు దగ్గర గాని వ్యవసాయ బావి దగ్గర బీడుచుట ఎలాంటి వస్తువులు ఫైర్ చేయకూడదని అన్నారు, ఈరోజు గంగరాజు రామకృష్ణ గడ్డివాము సార్ తోటి వల్ల దద్దఅవ్వడం చాలా తీవ్ర ఇబ్బందికి గురిచేసిందని మూగజీవులకు వారికి బర్రెలు ఉన్నాయి పాడి గేదలు, వాటికి గడ్డి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం గంగరాజు రామకృష్ణ నష్టపరిహారం వాటిలిందని ప్రభుత్వ, దృష్టి,కి తీసుకెళ్తామని శ్రీపాల్ రెడ్డి అన్నారు, జిడీసీఎల్ రిటైర్డ్, లైన్మెన్, గంగరాజు చంద్రయ్య, లైన్మెన్,వట్టపు కుమార్ స్వామి, ట్రాక్టర్ డ్రైవర్ కొంతం, బాషి గౌడ్, ఆధ్వర్యంలో మంటలు ఆరిపారు. బి ఆర్ ఎస్ పార్టీ వార్డు సభ్యులు, దార సురేష్, నాయకులు బాకీ యోహాన్ ఏమి ఘ, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గ్యాదపాక మధు, గంగరాజు అశోక్, బిజెపి నాయకులు, కాంద్రాజు శ్రీనివాస్, కాంద్రాజు రాజా, నర్సింహులు కాన్రాజ్ వేణు తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### సభ్యత్వం స్వీకరించిన అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 16 సూర్య న్యూస్ :-** జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున జరగాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు సభ్యత్వ నమోదును స్వీకరించి సామాజిక సేవలో ముందుండాలని అన్నారు. శనివారం కలెక్టరేట్ నందు సభ్యత్వ నమోదు కేంద్రాన్ని సందర్శించి రెడ్ క్రాస్ చైర్మన్ ఎం.భీమ్ రెడ్డి తో కలిసి సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ పిలుపుమేరకు ఈనెల 15 నుండి జూన్ 15 వరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టి సభ్యత్వం ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చూడాలని సభ్యులకు సూచించారు.



# కుత్బుల్లాపూర్‌లో భక్తిశ్రద్ధలతో బార్ సావిత్రి పూజలు

### భర్తల ఆయురారోగ్యాలు, కుటుంబ సుఖశాంతి కోసం మహిళల ప్రత్యేక ప్రార్థనలు



**కుత్బుల్లాపూర్ మే 16 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బార్ సావిత్రి పూజను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వివాహిత మహిళలు తమ భర్తల దీర్ఘాయుష్షు, కుటుంబ సుఖశాంతి, ఆయురారోగ్యాల కోసం వటవృక్షాన్ని పూజించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పూజా కార్యక్రమాలకు హాజరై వటవృక్షానికి పవిత్ర దారాలు కట్టి పూజలు నిర్వహించారు. అనంతరం సావిత్రిసత్యవాన్ కథను శ్రద్ధగా విని కుటుంబ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రసాదాలను పంచుకున్నారు. స్థానిక పెద్దలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, కుటుంబ బంధాలను బలపరిచే పండుగలలో బార్ సావిత్రి పూజకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 16 సూర్య న్యూస్ :-** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణను ప్రకటించిందని తెలిపారు. అందుకనుగుణంగా బిఎల్ఓలు ఓటరు జాబితా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా డోర్ టు డోర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. బూత్ల లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ వో లు) అందరి దగ్గరా క్యూఆర్ కోడ్ కలిగిన ఐడీ కార్డులు ఉండేలా చూడాలన్నారు. ఒకవేళ కొత్త బి ఎల్ వో లు ఎవరైనా జాయిన్ అయితే, వారికి కూడా క్యూఆర్ కోడ్‌తో కూడిన ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలు, అబద్ధపు ప్రచారాలు వస్తే వాటిని, అలాగే వదిలేయకూడదు. ఎలాంటి తప్పుడు ప్రచారం లేదా పుకార్లు వచ్చినా వెంటనే వాటిని అడ్రస్ చేసి, అక్కడికక్కడే అడ్డుకోవాలిఅని, వాటిని అస్సలు స్ప్రెడ్ అవ్వనివ్వకూడదని, వాటిని గమనించి, వెంటనే ప్రెస్ నోట్ లేదా పేపర్ స్టేట్‌మెంట్ ద్వారా ఖండించాలని సూచించారు.




## ఎస్ కే ఎం పి ఎం గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 16 సూర్య న్యూస్ :-** విద్యా వారోత్సవాల భాగంగా ఐ పి ఈ మార్చ్ ఇంటర్ ఫలితాలు 2025-2026 లో ఎస్ కే ఎం పి ఎం గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ ఏం మనో చౌదరి ఎంపిహెచ్డబ్ల్యు సెకండ్ ఇయర్ జి.భాగ్యశ్రీ 981/1000 జిల్లాలో ఐదవ ర్యాంక్ సాధించినందుకు మెరిట్ సర్టిఫికెట్ అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వెనుక ఉన్న తల్లితండ్రుల త్యాగం, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల కష్టం విజయానికి కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డి ఐ ఈ ఓ కిషన్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, అధ్యాపకులు బృందం పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం

**హైదరాబాద్ మే 16 సూర్య న్యూస్ :-** అమావాస్య, శని జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్, కోటి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్క్ సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు శని దేవుని ఆశీస్సులు కోరుతూ పలువురు భక్తులు పాల్గొనడంతో శని హోమం ప్రారంభమైంది. అనంతరం, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణరావు మధ్యాహ్నం 12:30 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# డెంగ్యూ నివారణలో ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలి



## మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 16 సూర్య న్యూస్ :-** జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాగోల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరి, జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నాగరాజు, డిప్యూటీ డెమో వసంత రెడ్డి హాజరై డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత, దోమల నివారణతోనే ఆరోగ్య రక్షణ, పరిశీలించండి శుభ్రం చేయండి మూతలు పెట్టండి వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధులు ప్రధానంగా నిల్వ నీటిలో పెరిగే దోమల ద్వారా వ్యాపిస్తాయని తెలిపారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగానే డెంగ్యూ కేసులు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని చాలా వరకు అరికట్టవచ్చని చెప్పారు. ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలను తరచూ పరిశీలించాలని, నీటి డబ్బాలు, సిమెంట్ ట్యాంకులు, కుండీలు, బిందెలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు వంటి ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వలను పూర్తిగా ఖాళీ చేసి శుభ్రం చేయాలని, వాటికి తప్పనిసరిగా మూతలు పెట్టాలని తెలిపారు. డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు, పొరుగువారికి, సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. తీవ్ర జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, శరీర నొప్పులు, వాంతులు వంటి డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ నివారణ ప్రతిజ్ఞ కూడా చేయించారు. అనంతరం ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత, డాక్టర్ పవన్, డాక్టర్ సరస్వతి (వైద్యాధికారి నాగోల్), ఉప జనగణనాధికారి వినోద్, సబ్ యూనిట్ అధికారులు వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అనుమతులు లేని ప్రైవేట్ క్లినిక్‌లపై తనిఖీలు, సీజ్ చర్యలు..** అనంతరం డాక్టర్ ఉమా గౌరీ తమ బృంద సభ్యులతో కలిసి నాగోల్ బండ్లగూడ ప్రాంతంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న పలు క్లినిక్‌లను గుర్తించి సీజ్ చేశారు.

**సీజ్ చేసిన క్లినిక్‌లు ఇవి..**

ఓలివ్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్
సురక్ష పాలీక్లినిక్
లిటిల్ స్టార్ క్లినిక్
కేర్ డెంటల్ క్లినిక్
కౌసల్య పాలీక్లినిక్
అక్క డెంటల్ క్లినిక్

ఈ తనిఖీలలో అధికారులు వసంత రెడ్డి, డాక్టర్ పవన్, డాక్టర్ గీత తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 16 సూర్య న్యూస్ :-** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న పీ.జోష్న జిల్లాలో మూడో ర్యాంకు సాధించినందుకు కలెక్టర్ అభినందించి, ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్ ఆనందం వ్యక్తపరుస్తూ విద్యార్థిని, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్, తదితర కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## శిల్పారామంలో అలరించిన భరతనాట్యం, ఒడిస్సి నృత్య ప్రదర్శనలు

**మాదాపూర్ మే 16 సూర్య న్యూస్ :-** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం, ఒడిస్సి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. వెస్ట్ బెంగాల్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారుడు ధృబ్ భట్టాచార్య తన ప్రదర్శనలో గణేశా స్తుతి, వర్ణం, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. బెంగళూరు నుండి విచ్చేసిన ఒడిస్సి నృత్య కళాకారిణి సౌమి లలిత్ శిష్య బృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో పంచదేవి కృతి, శ్రీ లక్ష్మి నరసింహ ధ్యానం, స్థాయీ, నవ దుర్గ, శ్రీ హరి స్తోత్ర, హర హర శంకర, మోక్ష అంశాలను కళాకారులూ లిఖిత, అన్విత, గుణశ్రీ, శాన్వి, పురస్కృత, తనుశ్రీ, గగన లు ప్రదర్శించి మెప్పించారు.




## 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వండి

### కేటీఆర్ ను కలిసి విజ్ఞప్తి చేసిన కెమిస్ట్స్



**హైదరాబాద్ మే 16 సూర్య న్యూస్ :-** ప్రజల ఆరోగ్యం, ఫార్మసీ వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే.తారకరామారావును శనివారం తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. కెమిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించే విధంగా చూడాలని వారు కేటీఆర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, వికాస్ అగర్వాల్, సతీష్ కుమార్, సుధీర్ గుప్తా, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాంటు జేబుల్లో రూ.5.5 కోట్ల విలువైన బంగారం దాచిన భారత సంతతి వ్యక్తి అరెస్టు

**ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు**

**ప్రత్యేకంగా రూపొందించిన తన ప్యాంటులో బంగారం బిస్కెట్లను పెట్టుకొచ్చిన నిందితుడు**

**శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఢిల్లీకి వచ్చిన విమానం**

ప్యాంటు జేబుల్లో రూ. 5.5 కోట్ల విలువైన 115 బంగారు బిస్కెట్లను దాచి అక్రమ రవాణాకు పాల్పడిన భారత సంతతి వ్యక్తిని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ (ఐజీఐ) విమానాశ్రయంలో అధికారులు అరెస్టు చేశారు. ఈ బంగారాన్ని నిందితుడు ప్రత్యేకంగా రూపొందించిన తన ప్యాంటు ప్యాకెట్లలో పెట్టుకుని తీసుకురావడం గమనార్హం. నిందితుడు అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఎయిరిండియా విమానంలో ఢిల్లీకి వచ్చాడు. విమానాశ్రయంలో దిగి గ్రీన్ ఛానల్ మార్గంలో వెళ్ళేందుకు ప్రయత్నించగా, కస్టమ్స్‌కు చెందిన ఎయిర్ ఇంటెలిజెన్స్ విభాగాధికారులు అనుమానించి అడ్డుకున్నారు. అతనిని పూర్తిగా తనిఖీ చేయగా ట్రౌజర్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్యాకెట్లలో బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com